క్లుప్తంగా...

'రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదు'



గోల్కొండ: రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీకి తిరుగులేదని ఆ పార్టీ జూబ్లీహిల్స్‌ డివిజన్‌ నాయకుడు వి.నవీన్‌యాదవ్‌ అన్నారు. ఆదివారం షేక్‌పేట్‌లో ఆయన సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూస బాబురావు తదితరులున్నారు.

నేడు జాబ్‌ మేళా

విజయనగర్‌కాలనీ: రంగారెడ్డి ఉపాధి కల్పన కార్యాలయంలో నేడు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి అధికారిణి జి.జయశ్రీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రికల్‌, మెకానికల్‌ ఇంజినీరింగ్‌లో డిప్లొమా విద్యార్హతతో పాటు 18 నుంచి 30 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఎంపికైన వారికి ఆకర్షణీయమైన జీతభత్యాలతో పాటు ఇతర ఇన్సెంటీవ్స్‌ ఉంటాయన్నారు. అభ్యర్థులు సోమవారం ఉదయం 10:30 గంటలకు విజయనగర్‌ కాలనీలో ఉన్న రంగారెడ్డి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఫొటోలు, సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. వివరాలకు 90630 99306, 89771 75394లలో సంప్రదించవచ్చు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దినకర్‌బాబు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పాలపిట్ట బుక్స్‌ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత జాలాది రత్న సుధీర్‌ రచించిన 'కుమార్తెకు ప్రేమతో..నాన్న'పుస్తకావిష్కరణ సభ ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్‌ అధికారి ఎ.దినకర్‌ బాబు మాట్లాడుతూ..తండ్రి కూతురి మధ్య ఉన్న ఆప్యాయత, పిల్లల కోసం తల్లిదండ్రులు చేసే త్యాగం వంటి అంశాలను రచయిత ఎంతో చక్కగా వివరించారని కొనియాడారు. భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌ ఏనుగు నర్సింహారెడ్డి, గార్లపాటి పల్లవి, సీఎస్‌ రాంబాబు, వివి. దిలీప్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన ఆలయాలను పరిరక్షించుకోవాలి



చాంద్రాయణగుట్ట: లలితాబాగ్‌లోని ప్రాచీన లలితాంబ ఆలయానికి నూతనంగా నిర్మించిన ముఖ ద్వారాన్ని కమిటీ చైర్మన్‌ రాహుల్‌ యాదవ్‌తో కలిసి కాంగ్రెస్‌ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి బోయ నగేష్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చారిత్రాత్మకమైన ఆలయాలకు పాతబస్తీ పెట్టింది పేరుగా నిలుస్తుందన్నారు. అలాంటి ఆలయాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం భక్తుల దరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌ నాయకులు రాజుయాదవ్‌, మహేష్‌ కుమార్‌యాదవ్‌, బాలల హక్కుల కమిషన్‌ సభ్యుడు వచన్‌, ట్రస్ట్‌ సభ్యులు అనిల్‌ సింగ్‌, కిరణ్‌ కుమార్‌, వెంకటేష్‌ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి




నివాళులర్పిస్తున్న ఎన్‌.ఆర్‌.లక్ష్మణ్‌రావు

అఫ్జల్‌గంజ్‌: భగత్‌సింగ్‌ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సెంట్రల్‌ గురుద్వార ఎదురుగా ఉన్న భగత్‌సింగ్‌ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఆర్‌.లక్ష్మణ్‌రావు, ఎ.సుదర్శన్‌, గణేష్‌, దత్తు పటేల్‌, దత్తాత్రేయ మనూసింగ్‌, ననూసింగ్‌, దత్త దావురంగ్‌, గురు దయాల్‌ సింగ్‌, మహేందర్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

రహీంపురాలో..

అబిడ్స్‌: భగత్‌సింగ్‌ జయంతి వేడుకలు రహీంపురాలో ఘనంగా నిర్వహించారు. మంగళ్‌హాట్‌ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ నాయకులు మనోహర్‌ గైక్వాడ్‌తో పాటు బ్రిజ్‌ మోహన్‌సింగ్‌, శోభానాగిరెడ్డి తదితరులు నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న మనోహర్‌ గైక్వాడ్‌ తదితరులు



గుడిమల్కాపూర్‌లో చండీహోమం



చండీ మహాదేవిగా ఉప్పుగూడ అమ్మవారు



మీరాలంమండి అమ్మవారు



సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయంలో..



భద్రకాళిగా సుల్తాన్‌షాహీ జగదాంబ



లలితా త్రిపుర సుందరీగా లాల్‌దర్వాజా మహంకాళి



గోల్కొండలో.. శ్రీకాంత్‌చారి తదితరులు



కార్వాన్‌లో అన్నదానం

అమ్మకు ప్రణమిల్లి..

భక్తితో పూజించి

చార్మినార్‌, అబిడ్స్‌, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి కుంకుమార్చనలు, చండీహోమం, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆలయాలు, మండపాల వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

– చార్మినార్‌, అబిడ్స్‌, మెహిదీపట్నం జోన్ల బృందం



కార్వాన్‌లో..



ఊంజల్‌ సేవలో అమ్మవారు



గుండు పోచమ్మ ఆలయం వద్ద కుంకుమార్చన



మంగళ్‌హాట్‌లో ఫిషరీష్‌ చైర్మన్‌ మెట్టు సాయికుమార్‌, బజ్జుగోప్‌ తదితరులు



న్యూ సత్యనారాయణనగర్‌లో..దోర్నాల ప్రసాద్‌, నర్సింగ్‌ కుమార్‌ తదితరులు



ఇంద్రానగర్‌లో..ఠాకూర్‌ మనీషా, భజరంగ్‌గోప్‌, విజయ్‌ యాదవ్‌



చుడిబజార్‌లో..బీఆర్‌ఎస్‌ నాయకులు ఆశీష్‌కుమార్‌యాదవ్‌, ప్రదీప్‌రాజ్‌, ఆనంద్‌సింగ్‌



ఛత్రినాకలో జై శ్రీరామ్‌ యూత్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో..



జంగమ్మెట్‌లో..పర్వతాల రాజేందర్‌



లలితాబాగ్‌లో..శివకుమార్‌



విజయనగర్‌కాలనీలో..



ఫర్హత్‌నగర్‌లోని ఫీలక్‌మాత ఆలయంలో..



అంజికానగర్‌లో..చిన్నారులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



పూజల్లో ఎన్‌బీఎస్‌ అధ్యక్షుడు సత్యనారాయణ, లక్ష్మీనారాయణలు



జియాగూడలో బీజేపీ సెక్రటరీ ప్రణయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న చంద్రకాంత్‌



పూజల్లో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌ కల్వ సుజాత గుప్తా



గౌలిగూడ ఎలగందల బస్తీలో..బీఆర్‌ఎస్‌ ఎస్సీ సెల్‌ అధ్యక్షులు యాదగిరి తదితరులు

గుండెను పదిలంగా ఉంచుకోవాలి

లంగర్‌హౌస్‌: ప్రతి ఒక్కరూ మానసిక, శారీరక వ్యాయామాలు చేస్తూ గుండెను పదిలంగా ఉంచుకోవాలని ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌ అన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా రెనోవా ఆస్పత్రి ఆధ్వర్యంలో లంగర్‌హౌస్‌లో ఆదివారం 3కె మారథన్‌ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన రెనోవా ఆస్పత్రి డైరెక్టర్లు డాక్టర్‌ శివకుమార్‌, డాక్టర్‌ నగేష్‌తో కలిసి మారథన్‌ ప్రారంభించారు. బాపూఘాట్‌లో మారథన్‌ ముగిసిన అనంతరం వైద్యులు మాట్లాడుతూ.. వ్యాయామం వారంలో ఐదు రోజులు చేస్తూ మానసిక ప్రశాంతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏసీపీ జగ్గారావు, జీఎం డాక్టర్‌ జబి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ సయ్యద్‌ ఫయాజ్‌

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



గోల్కొండ: మహిళలు తమ ఆరోగ్యాలపై శ్రద్ధ వహించాలని కన్సల్టెంట్‌ రేడియాలజీస్టు డాక్టర్‌ ప్రవీణగౌర అన్నారు. ఆదివారం టోలిచౌకీలోని డాక్టర్‌ నోషినాస్‌ డయగ్నోస్టిక్‌లో కేర్‌ ఆసుపత్రి వారి సహకారంతో సీఎంఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యంపై పలువురు వైద్యులు మాట్లాడారు. ప్రముఖ రేడియేషన్‌ ఆంకాలజిస్టు డాక్టర్‌ సయ్యద్‌ తౌసీఫ్‌ అహ్మద్‌ మాట్లాడుతూ..థైరాయిడ్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎప్పుడూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ నోషీనా, డాక్టర్‌ అవినాష్‌ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

గౌలిపురా: హనుమాన్‌నగర్‌ ఫేజ్‌–2లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్ల పోచమ్మ ఆలయం, రెనోవా సెంచరీ హాస్పిటల్స్‌ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించిన ఈ శిబిరంలో స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రెనోవా ఆసుపత్రి గ్రూపు జీఎం పి.రఘుమోహన్‌ రావు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



బెస్ట్‌ టూర్‌ ఆపరేటర్‌ ఎక్సలెన్స్‌ అవార్డు ప్రదానం

చార్మినార్‌: పర్యాటక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నందున తెలంగాణ టూరిజం శాఖ నుంచి తమకు బెస్ట్‌ టూర్‌ ఆపరేటర్‌ ఎక్సలెన్స్‌ అవార్డు–2025 దక్కినట్లు హైదరాబాద్‌ టూర్స్‌ అండ్‌ ట్రావెల్స్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ ఎం. మారుతి ఆదివారం తెలిపారు. ఏళ్ల తరబడి టూరిజం అభివృద్ధికి తాము కూడా పాటుపడుతున్నందుకు తమకు ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డును నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాక మంత్రి జూపల్లి కృష్ణారావు, పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్‌ రమేష్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు.



అవార్డును అందుకుంటున్న మారుతి

అభినందనలు



చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట నియోజకవర్గం సీనియర్‌ కాంగ్రెస్‌ నాయకుడు వెంకటేష్‌ ముదిరాజ్‌ కుమార్తె ఐశ్వర్య గ్రూప్‌–1లో 246వ ర్యాంక్‌ సాధించి డీఎస్పీగా నియామకం కావడంపై స్థానికులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెన్న కేశవ స్వామి ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఆమెను సన్మానించారు. కాంగ్రెస్‌ పార్టీ చాంద్రాయణగుట్ట ఇన్‌చార్జి బోయ నగేష్‌, ఆలయ కమిటీ చైర్మన్‌ మహేష్‌గౌడ్‌, సభ్యులు శ్రీధర్‌, శైలేష్‌, వందన ఆమెకు అభినందనలు తెలియజేశారు.

చీరల పంపిణీ



గన్‌ఫౌండ్రీ: ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా సబ్‌కా సాత్‌, సబ్‌కా వికాస్‌ అనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు పిట్టల చంద్రశేఖర్‌ తెలిపారు. సేవా పక్వాడ కింద జీహెచ్‌ఎంసీ సఫాయి కర్మచారి మహిళలకు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం, పరిసర ప్రాంతాల్లో చీరలు పంపిణీ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్నాథం, మధుయాదవ్‌, రాజేందర్‌, కేశవ్‌కుమార్‌, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

ఆహ్వానం



లంగర్‌హౌస్‌: త్రివేణి సంగం లంగర్‌హౌస్‌లో నిర్వహించే దసరా వేడుకలకు ప్రముఖులు హాజరుకానున్నారని లంగర్‌హౌస్‌ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అన్నారు. లంగర్‌హౌస్‌లో శనివారం రాత్రి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం మాజీ గవర్నర్‌ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు పలువురు ప్రముఖులను కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. మాజీ కార్పొరేటర్‌ ఉదయ్‌కుమార్‌, సుధీర్‌, నాగేంద్ర ప్రకాష్‌ రెడ్డి, పూర్ణ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు సహాయక చర్యలు ముమ్మరం

చార్మినార్‌: మూసీ పరీవాహక ప్రాంతాల్లోని ముంపు బస్తీల బాధితులకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు జీహెచ్‌ఎంసీ చార్మినార్‌ జోన్‌ జోనల్‌ కమిషనర్‌ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం మూసీ నదిలో వరద ఉధృతి తగ్గడంతో సహాయక చర్యలను ముమ్మరం చేశామన్నారు. జీహెచ్‌ఎంసీ ఆరోగ్యం, పారిశుద్ధ్య విభాగం అదనపు కమిషనర్‌ సీఎన్‌. రఘుప్రసాద్‌ తదితరులతో కలిసి ఆయన వరద ముంపునకు గురైన మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఆదివారం పలు విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానికంగా ఉన్న ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, బురదను హైడ్రా, పారిశుద్ధ్య విభాగాలకు చెందిన సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగిస్తున్నార న్నారు. ఈ పర్యటనలో మలక్‌పేట్‌ సర్కిల్‌ డిప్యూటీ కమిషనర్‌ ఇంకేషఫ్‌ అలీ, ఆరోగ్యం, పారిశుద్ధ్య జాయింట్‌ కమిషనర్‌ శంకర్‌, ఏఎంహెచ్‌ఓ డాక్టర్‌ రుద్ర శ్రీనివాస్‌ పాల్గొన్నారు.



సహాయక చర్యల వివరాలు తెలుసుకుంటున్న జోనల్‌ కమిషనర్‌

ఘనంగా ఆర్‌ఎస్‌ఎస్‌ శతాబ్ది ఉత్సవాలు

అబిడ్స్‌: ఆర్‌ఎస్‌ఎస్‌ కార్యకర్తల నిష్ఠ, దేశభక్తి సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని గోల్కొండ బాగ్‌ కార్యవాహ నాయకుడు జొన్నాడ సూర్యప్రకాష్‌ పేర్కొన్నారు. శివబాగ్‌ గాయత్రినగర్‌లో జరిగిన రాష్ట్రీయ స్వయం సేవక్‌ సంఘ శతాబ్ది వేడుకల్లో భాగంగా విజయ దశమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్‌ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా ప్రకృతి విపత్తుల సమయంలో దేశ నలు మూలలా స్వయం సేవకులు చేస్తున్న కృషి ఎంతో అమోఘమన్నారు. ముఖ్య వక్త సునీల్‌జీ మాట్లాడుతూ..సమాజ శ్రేయస్సు కోసం వివిధ క్షేత్రాల్లో ఆర్‌ఎస్‌ఎస్‌ సేవకులు నిరంతర కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వజ్రలింగం, శ్రీనివాస్‌జీ, రాకేష్‌జీ, సుబ్బారావు, వేణుకుమార్‌, రఘుగౌడ్‌ పాల్గొన్నారు.



వేడుకల్లో జొన్నాడ సూర్యప్రకాష్‌, సునీల్‌జీ, చాట్ల వజ్రలింగం

గన్‌ఫౌండ్రీలో..

సుల్తాన్‌బజార్‌: ఆర్‌ఎస్‌ఎస్‌ శతాబ్ది ఉత్సవాలు సంవత్సరం పొడవున జరుపుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు జగన్‌ అన్నారు. ఆదివారం గన్‌ఫౌండ్రీలో రాష్ట్రీయ స్వయం సేవక్‌ (ఆర్‌ఎస్‌ఎస్‌) సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జగన్‌ హాజరై మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు దేశం కోసం ఒక గంట సమయాన్ని వెచ్చించి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. గజానంద్‌ కోలార్‌కార్‌ మాట్లాడుతూ..ఆర్‌ఎస్‌ఎస్‌లో పని చేసినవారు మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు.

క్రాంతి భవన్‌లో..

జియాగూడ: సయం సేవక్‌ కార్యకర్తలు సేవా భావంతో పని చేయాలని ప్రముఖ సీనియర్‌ న్యాయవాది భోగ రాజేశ్వర్‌ అన్నారు. ఆదివారం కార్వాన్‌ క్రాంతి భవన్‌లో ఆర్‌ఎస్‌ఎస్‌ స్వయం సేవక్‌ సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విజయ దశమి ఉత్సవ ప్రముఖ్‌ పడాల అనంతకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేటెడ్‌ ప్రొఫెసర్‌, సరస్వతి విద్యాపీఠం గోల్కొండ బాగ్‌ కార్యదర్శి జమాల్‌పుర్‌ గంగాధర్‌, కార్వాన్‌ నగర్‌ సంఘచాలక్‌ చాట్ల వజ్రలింగం తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఎస్‌ఎస్‌ సమావేశంలో జగన్‌ తదితరులు

కార్వాన్‌ క్రాంతి భవన్‌లో..

జనగర్జన సభకు తరలిన బీఆర్‌ఎస్‌ నేతలు

చాంద్రాయణగుట్ట: అచ్చంపేటలో ఏర్పాటు చేసిన జనగర్జన సభకు బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ ప్రజలను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. నాయకులు మల్లేష్‌యాదవ్‌, రాములు, శంకర్‌ నాయక్‌, హన్మంత్‌నాయక్‌, గోపాల్‌నాయక్‌, బక్కయ్యనాయక్‌, కిషన్‌నాయక్‌, నర్సింగ్‌, బద్రూ పాల్గొన్నారు.